మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

శుక్రవారం FRIDAY 26.1.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16 Pages: 16 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 211 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




**మోగిన బుర్రవీణ**

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రానికి చెందిన బుర్రవీణ కళాకారుడు దాసరి కొండప్ప



**యక్షగాన పరిపోషణ**

జనగామ జిల్లా అప్పిరెడ్డిపల్లికి చెందిన యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్య

# దిగ్గజాలకు పద్మ విభూషణ్



## మెగాస్టార్ చిరంజీవి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యకు అత్యున్నత పురస్కారం



తెలంగాణ నేలన పద్మాలు విరిసాయి. ప్రముఖ సినీనటుడు, మెగాస్టార్ చిరంజీవికి.. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడికి పద్మ విభూషణ్ పురస్కారాలు దక్కాయి. గణతంత్ర దినోత్సవం సందర్భంగా మొత్తం 132మందికి కేంద్రం పద్మ పురస్కారాలను ప్రకటించింది. తెలంగాణకు చెందిన ఐదుగురు కళాకారులను పద్మశ్రీ వరించింది. బుర్రవీణ వాద్యకారుడు దాసరి కొండప్ప, యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్య, సాహితీవేత్తలు కూరెళ్ల విఠలాచార్య, కేతావత్ సోమ్‌లాల్‌తోపాటు యాదాద్రి ఆలయ శిల్పకారుడు ఆనందాచారి పద్మశ్రీ అందుకోనున్నారు.

- కథనాలు లోపలి పేజీల్లో...

- గణతంత్ర దినోత్సవ వేళ కేంద్రం పద్మ పురస్కారాల ప్రకటన
- తెలంగాణ నుంచి ఐదుగురికి పద్మశ్రీ.. ఏపీ నుంచి ఒకరికి
- తంత్రివాద్య కళాకారుడు దాసరి కొండప్పకు అవార్డు
- చిందు యక్షగానంలో గడ్డం సమ్మయ్య ప్రయోగాలు
- సాహిత్యంలో సోమ్‌లాల్, కూరెళ్ల విఠలాచార్యకూ పద్మశ్రీ
- యాదాద్రి శిల్పకారుడు ఆనందాచారికి పురస్కారం






## ఆరుగురికి కీర్తిచక్ర



**16 మందికి శౌర్య చక్ర** › 7

గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్రం ప్రకటన

## తెలంగాణకు 22 పోలీస్ సేవా మెడల్స్

- 6 గ్యాలెంటరీ మెడల్స్
- 2 రాష్ట్రపతి పతకాలు
- 12 ఉత్తమ ప్రతిభా పతకాలు

- 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటించిన కేంద్రం › 15
- రెండు కరెక్షనల్ సర్వీసెస్ మెడల్స్
- ఆయా శాఖలకు చేరిన సర్టిఫికెట్లు








